# కొత్తగూడెం రూపురేఖను మార్చే

# ముందడుగు పడింది

- కార్మికులతో కలిసి కార్మిక దినోత్సవాన్ని జరుపుకోవడం నా అదృష్టం
- నూతన కొత్తగూడెం నిర్మాణంలో నాకు అండగా ఉంటారని ఆశిస్తున్నాం
- ఎల్లవేళలా అండగా.. ప్రతిఒక్కరికీ అన్నగా అండగా ఉంటా
- మళ్ళీ 12 గంటల పని దినాన్ని తీసుకొచ్చేందుకు కొన్ని శక్తులు కుట్రలు
- మహాకవి శ్రీశ్రీ స్ఫూర్తితో మా తల్లిదండ్రులు శ్రీనివాసరావు పేరు పెట్టారు
- మలిదశ ఉద్యమానికి ఊపిరిపోసింది మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
- డా.జీఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డా.గడల శ్రీనివాసరావు
- డా.జీ ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రామికశక్తి
- పలువురుకి శ్రామికరత్న అవార్డుల ప్రదానం చేసిన డా.గడల

## కొత్తగూడేనికి కొత్త రాజకీయాలు నేర్పిద్దాం..




**శామ్, ఏప్రిల్30(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం రూపురేఖను మార్చే ముందడుగు పడిందని, కొత్తగూడేనికి కొత్త రాజకీయాలు నేర్పిద్దామని, కార్మికులతో కలిసి కార్మిక దినోత్సవాన్ని జరుపుకోవడం నా అదృష్టం అని, నూతన కొత్తగూడెం నిర్మాణంలో నాకు అండగా ఉంటారని ఆశిస్తున్నాం అని, ఎల్లవేళలా అండగా.. ప్రతిఒక్కరికీ అన్నగా అండగా ఉంటానని, మళ్ళీ 12 గంటల పని దినాన్ని తీసుకొచ్చేందుకు కొన్ని శక్తులు కుట్రలు పన్నుతున్నాయని, మహాకవి శ్రీశ్రీ స్ఫూర్తితో మా తలిదండ్రులు శ్రీనివాస రావు పేరు పెట్టారని, మలిదశ ఉద్యమానికి ఊపిరిపోసింది మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అని డా.జీఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డా.గడల శ్రీనివాసరావు అన్నారు. డాక్టర్ జీ ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం క్లబ్ వేదికగా ఆదివారం నిరహించిన కొత్తగూడెం శ్రామికశక్తి కార్యక్రమంలో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ గడల శ్రీనివాసరావు పాల్గొన్నారు. రామచంద్ర డిగ్రీ కళాశాల నుండి భారీ ర్యాలీగా బయలుదేరి తెలంగాణ అమరవీల స్థూపానికి పూలమాలవేసి నివాళులర్పించారు. డాక్టర్ గడల శ్రీనివాసరావు అక్కడి నుండి కొత్తగూడెం క్లబ్ చేరుకున్నారు. 200 మంది కార్మికులు, కర్షకులకు శ్రామిక రత్న అవార్డులు అందించారు, ఈ సందర్భంగా గడల శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ప్రపంచ కార్మికులారా.. ఏకం కండి, పోరాడితే పోయేది లేదు భానిస సంకెళ్లు తప్ప అంటూ కార్ల్ మార్క్స్ ఇచ్చిన నినాదంతో వారిచ్చిన స్ఫూర్తితో కార్మికుల హక్కులు సాధించుకున్న రోజే మే డే అని, కానీ మనం నేడే ఈ పర్వదినాన్ని జరుపుకోవటానికి కారణం మహాకవి శ్రీశ్రీ జన్మదినం, వారి స్ఫూర్తితో మా తలిదండ్రులు నాకు శ్రీనివాస రావు అనే పేరు పెట్టారని, నా జన్మ ధన్యమైందని భావిస్తున్నానని తెలిపారు. కార్మిక సోదరుల మధ్య ఈ కార్మిక దినోత్సవాన్ని జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. కొన్ని శక్తులు మళ్ళీ 12 గంటల పని దినాన్ని తీసుకొచ్చే కుట్రలు పన్నుతున్నారని, అటువంటి కుట్రలను తిప్పకొట్టటానికి కార్మిక సోదరులతో కలిసి ఎంతటి పోరాటమైనా చేస్తామన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో మొదలైన మలిదశ తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర సాధనతోనే ఆగకుండా రాష్ట్ర ప్రగతిని సహితం ఉద్యమంలా కొనసాగిస్తున్నారు. కేసిఆర్ నాయకత్వంలోని మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రాంతం ప్రముఖం, మలిదశ ఉద్యమానికి ఊపిరిపోసింది మన జిల్లా మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మరింత అభివృద్ధి చెందాల్సి ఉంది. డా.జీ.ఎస్.ఆర్ ట్రస్ట్ ద్వారా గత రెండు సంవ్సరాలుగా భద్రాద్రి కొత్తగూడెం, కొత్తగూడెం పరిసర ప్రాంతాలలో అనేక సేవా కార్యక్రమాలు చెయ్యటం చేయటం జరిగిందని గుర్తు చేశారు. నా జన్మ స్థలమైన నా కొత్తగూడెం నుండి ఎంతో పొందిన, ఎంతో కొంత తిరిగి ఇవ్వాలనే నా లక్ష్యం మన జీఎస్ఆర్ ట్రస్ట్‌కు కులాలు మతాలు లేవు, మనది మానవ కులం... అదే మన అభిమతం... కొత్తగూడెం మహిళా శక్తి, యువశక్తి, నేడు శ్రామిక శక్తితో కొత్తగూడెం రూపురేఖను మార్చటానికి ముందడుగు పడింది. ఇదే ఉత్సాహం మనం కలలుకనే కొత్త కొత్తగూడెంను నిర్మించుకొందామన్నారు. డాక్టర్‌గా తెల్ల కోటు ధరించే నేను ఈ ఖాకీ చొక్కా నా కార్మిక కర్షక శ్రామిక సోదరుల కోసమే ధరించానన్నారు. పుట్టిన గడ్డ కొత్తగూడెంకు సేవ చేసే అవకాశం కలగడం అమిత సంతృప్తి కలిగిస్తోందని, మనం కలలు కంటున్న నూతన కొత్తగూడెం నిర్మాణంలో కార్మిక సోదరులు నాకు అండగా ఉంటారని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. మీ కుటుంబ సభ్యునిగా మీకు ఎల్లవేళలా అండగా కొత్తగూడంలో ప్రతిఒక్కరికీ అన్నగా ండగా ఉంటానని తెలిపారు. విద్య, ఆరోగ్యం, ఉపాధి, ఉజ్వల భవిష్యత్తు అనే నినాదంతో ఏర్పాటు చేసిన డా.జీ.ఎస్.ఆర్ ట్రస్ట్ ద్వారా గత రెండు సంవ్సరాలుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిసర ప్రాంతాలలో అనేక సేవా కార్యక్రమాలు చేశామని గుర్తు చేశారు. కార్మిక సోదరులందరికీ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ కార్మికులార ఏకం కండి, పోరాడితే పోయేదేమీ లేదు భానిసత్వ సంకెళ్లు తప్ప అంటూ కార్ల్ మార్క్స్ ఇచ్చిన నినాదంతో వారిచ్చిన స్ఫూర్తితో కార్మికుల హక్కులు సాధించుకున్న రోజే మే డే అని వివరించారు. కార్మికులు లేదా కార్మిక వర్గం చేసిన గొప్ప పనిని గౌరవించడం, ప్రశంసించడం కోసం మే డే లేదా లేబర్ డే ప్రతిక్ సంవత్సరం మే 1న జరుపుకుంటారు. ఎనిమిది గంటల పని దినం ఉద్యమం, శ్రమకు ఎనిమిది గంటలు, వినోదం కోసం ఎనిమిది గంటలు, విశ్రాంతి కోసం ఎనిమిది గంటల షెడ్యూల్‌ను ప్రచారం చేయడం కార్మిక దినోత్సవం ప్రారంభం వెనుక ప్రధాన కారణమన్నారు. ఈ కార్యక్రమంలో తోట మల్లేష్, కెవి రామారావు, తుమ్మల శ్రీనివాస్ జగడం కిరణ్, అర్షద్, నాగరాజు, సంపత్, సింధు తప్స్వి, కృష్ణ, వీరబాబు, నాగేశ్వరరావు, ఎండి షరీఫ్, ఈ కార్యక్రమంలో కొత్తగూడెం, పరిసర ప్రాంత కార్మిక సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు మరియు ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.





